పేదల ముంగిట్లో మెరుగైన వైద్యం

- ఎమ్మెల్యేలు జగ్గిరెడ్డి, చిట్టిబాబు
- ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు

రావులపాలెం: ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రజల ముంగిట్లోకి మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రావులపాడులో విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ప్రారంభించారు. అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు నిస్వార్థంగా వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ క్యాంపులో 365 మందికి వైద్య సేవలు అందించినట్టు ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్రి లక్ష్మీవెంకటనాగదేవి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, డీసీఎంఎస్ చైర్మన్ సాకా మణికుమారి, సర్పంచ్ మట్టా సత్యదేవి, ఎంపీటీసీ సభ్యురాలు గెద్దం ఆశా, చాంబర్ అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను సాధించాలన్న లక్ష్యంతో సీఎం జగన్ ప్రతి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. కె.ముంజవరం గ్రామ సచివాలయం వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే చిట్టిబాబు ప్రారంభించారు. వైద్యాధికారులు కె.సుబ్బరాజు, రియాజ్ ఉన్నీసా బేగం తదితరుల ఆధ్వర్యంలో 221 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ కుంపట్ల నాగలక్ష్మి, సొసైటీ చైర్మన్ కుంపట్ల గోవిందరావు, ఎంపీటీసీ కేఎన్‌వీ నరసాయమ్మ, మాజీ సర్పంచ్ నాగాబత్తుల సూర్యనారాయణ, కన్వీనర్ వి.సత్యనారాయణ, వి.నాగరాజు, బి.నాని, ఎ.శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు: పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు సీఎం జగన్ ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని తహసీల్దార్ ఐవీ శెట్టి, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్ అన్నారు. మండలంలోని మూలస్థాన అగ్రహారం-2 గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం సర్పంచ్ లంక వరప్రసాద్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు పాల్గొని 387 మందికి వైద్య సేవలు అందించారు. అలాగే నేత్ర వైద్య నిపుణులు పి.శ్రీలక్ష్మి రోగులను పరీక్షించి ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన 54 రకాల వంటకాలు అబ్బురపరచాయి. అలాగే చిరుధాన్యాల ఆవశ్యకతను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎంపీహెచ్‌ఈఓ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ బి.సూర్యనారాయణ, సూపర్వైజర్లు పి.శివప్రసాద్, ఆర్.బాలామణి, ఏఎన్‌ఎంలు జె.విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

మలికిపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రామరాజులంక సచివాలయం-1 యూపీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరికీ ఎంతో ఉపయోగపడుతుందని ఉచిత వైద్య సేవలు అందరికీ అందుతున్నాయని సర్పంచ్ కాకర శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యం వీరస్వామి నాయుడు, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ నల్లి శివకుమార్, మండల జేసీఎస్ కన్వీనర్ చింత రాజబాబు, పార్టీ గ్రామ అధ్యక్షుడు రావి గోపాలకష్ణ, పంచాయతీ కార్యదర్శి సూర్యచంద్రరావు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్రేయపురం: మండలంలోని మెర్లపాలెంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ బోణం సాయిబాబా, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, మాజీ సర్పంచ్ జంపన సుబ్బరాజు, వ్యవసాయ కమిటీ సభ్యులు త్రిమూర్తులు పర్యవేక్షణలో శిబిరం నిర్వహించారు. ఎంపీడీఓ నాతిబుజ్జి ఆధ్వర్యంలో వైద్యాధికారి షేక్ హసీనా, షేక్ మగ్బుల్, కె.రామా సౌజన్య, కె.స్వాతి వైద్య సేవలు అందించారు. శిబిరంలో భాగంగా ఉచితంగా ఈసీజీ, ల్యాబ్ పరీక్షలు నిర్వహించి 105 రకాల మందులను పంపిణీ చేశారు. 405 మందికి వైద్య సేవలు అందించి 142 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్తపేట: మండలంలోని ఖండ్రిగలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. చైర్మన్ డేవిడ్‌రాజు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దూనబోయిన నవదీప అధ్యక్షతన జరిగిన సభలో డేవిడ్‌రాజుతో పాటు ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీ వైద్యులతో పాటు పలువురు స్పెషలిస్టులు, వైద్య సిబ్బంది వివిధ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పితాని లక్ష్మీతులసి, అధ్యక్షుడు బొక్కా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కె.ముంజవరంలో ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు



రావులపాడు ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, ఎంపీపీ నాగదేవి తదితరులు



ఖండ్రిగలో మందులు పంపిణీ చేస్తున్న పార్టీ నాయకులు



మూలస్థాన అగ్రహారం సురక్ష శిబిరంలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు



రామరాజులంకలో వైద్య సేవలు అందిస్తున్న లక్కవరం పీహెచ్‌సీ వైద్యుడు

ప్రతి కుటుంబానికీ ఆర్థిక వెలుగు

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి
- అవిడిలో గడప గడపకూ మన ప్రభుత్వం

కొత్తపేట: రాష్ట్రంలో ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబంలో ఆర్థిక వెలుగు కల్పించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని అవిడిలో సోమవారం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా వివిధ పథకాలు పొందిన లబ్ధిదారులు జగ్గిరెడ్డికి సాదరంగా స్వాగతం పలికారు. ఆయా లబ్ధిదారులకు వర్తించిన పథకాలను జగ్గిరెడ్డి వారికి వివరిస్తూ ఆ బుక్‌లెట్‌ను అందజేశారు. ఆయా లబ్ధిదారులు వైఎస్ జగన్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డిపై అభిమానం వ్యక్తం చేశారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక అవసరాలు తీర్చి వెలుగు తీసుకురావడమే లక్ష్యంగా జగన్ పనిచేస్తున్నారన్నారు. జగన్ నాయకత్వంలో మనందరి ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. వాటిని సద్వినియోగం చేసుకుని అందరూ ఆర్థికాభివృద్ధి సాధించాలన్నదే సీఎం ఆకాంక్ష అని అన్నారు. గ్రామ పెద్దలు జగ్గిరెడ్డితో పాటు నాయకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, ఏఎంసీ చైర్మన్ రెడ్డి రవీదేవి, సర్పంచ్ రెడ్డి చంటి, ఎంపీటీసీలు నేతల వెంకటలక్ష్మి, దూళి సూరిబాబు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ నామాడి రాజారత్నం, కొత్తపేట హెచ్‌డీసీ సభ్యుడు పల్లి దిలీప్, మండల సేవాదళ్ అధ్యక్షుడు జీపీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతోనే వైఎస్సార్ సీపీ పొత్తు

రాష్ట్రంలో వైఎస్సార్ సీపీకి ఏ పార్టీతోనూ పొత్తు అవసరం లేదని, ప్రజలతోనే పొత్తు అని, వారే మనకు అండా దండా అని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని అవిడిలో పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి మద్దతుగా వైఎస్సార్ సీపీలో చేరారు. టీడీపీకి రాజీనామా చేసిన ప్రముఖ న్యాయవాది పుచ్చకాయల వెంకటేశ్వరరావుతో పాటు యువజన సంఘం నాయకులు విప్పర్తి రాజు, పిండెం సందీప్, పి.సుకుమార్, కుంచే దినేష్‌కార్తిక్ తదితరులు సర్పంచ్ రెడ్డి చంటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరంగా స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మహిళలను, యువతను, రైతులతో పాటు అన్ని వర్గాలను మోసం చేసిందని కానీ నేటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పార్టీ రహితంగా అర్హతను ప్రామాణికంగా తీసుకువచ్చిన హామీలన్నీ అధికారం చేపట్టిన మరుక్షణం నుంచే అమలు చేస్తుందన్నారు. దానితో ప్రజానీకం మన వైపే ఉన్నారని అన్నారు. వారందరి మద్దతులో వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అవిడిలో లబ్ధిదారులకు బ్రోచర్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి



పార్టీలో చేరిన నాయకులకు కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

మిడ్డే మీల్స్ అమలు తీరుపై అసహనం

అయినవిల్లి: ముక్తేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలను ఏపీ ఫుడ్ కమిషన్ మెంబర్ జక్కంపూడి కృష్ణకిరణ్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్నా మధ్యాహ్న భోజన పథకం తీరుపై అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలలో 575 మంది విద్యార్థులు చదువుతుండగా వీరిలో సోమవారం 383 మంది విద్యార్థులు హాజరై భోజనం తింటున్నారన్నారు. వీరిలో 275 మందికి నిర్వాహకులు భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 30 మంది విద్యార్థులకు గుడ్లు వేయకపోవడాన్ని గమనించామని కృష్ణకిరణ్ స్థానిక విలేకరులకు తెలిపారు. అలాగే విద్యార్థులకు కృష్ణకిరణ్ భోజనం వడ్డించారు. భోజనం ఎలా ఉంది అని 120 మంది విద్యార్థులను తరగతి గదిలో కూర్చోబెట్టి వారి నుంచి అభిప్రాయాలను సేకరించారు. కొంత మంది విద్యార్థులు ఉడక లేదని, రుచిగా లేదని సమాధానం ఇచ్చారు. తాగునీటిని సరఫరా చేసే ట్యాంకులు శుభ్రంగా లేవని తెలిపారు. ఇదిలా ఉండగా రికార్డులు పరిశీలించగా 420 గుడ్లు అధికంగా ఉన్నట్లు రికార్డుల్లో స్పష్టమయిందని ఆయన పేర్కొన్నారు. గుడ్లు స్టాక్ ఉన్న కూడా 30 మంది విద్యార్థులకు గుడ్లు వేయక పోవడంపై ఆయన మండిపడ్డారు. సీఎం జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారన్నారు. ఓ పక్కన అధికారుల పర్యవేక్షణ లేక ఈ పథకం అపహాస్యం అవుతుందందని తెలిపారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం అమలుపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని స్థానిక ఎంఈఓ జేవీ కనకదుర్గను ఆదేశించారు. ఇకపై ఈ పథకంపై పర్యవేక్షణ ఉండేలా చూడాలన్నారు.



ముక్తేశ్వరం జెడ్పీ స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం తీరును పరిశీలిస్తున్న జక్కంపూడి కృష్ణకిరణ్


పీఎంపీ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ఆలమూరు: కమ్యూనిటీ పారామెడికల్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ) మండల నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం జరిగింది. చొప్పెల్ల వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా కన్వీనర్ గంగుమళ్ళ రాంబాబు, జిల్లా కో కన్వీనర్ బళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి పీఎంపీ వైద్యులు హాజరయ్యారు. మండల కమిటీ కన్వీనర్‌గా ఏడిద లక్ష్మణాచార్యులు, కో కన్వీనర్లుగా సంపర రాఘవేంద్రరావు, తోట వెంకటేశ్వరరావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ల రాంబాబు మాట్లాడుతూ ప్రతి పీఎంపీ వైద్యుడు ప్రజలకు మెరుగైన మేలైన వైద్య సేవలందించాలన్నారు. ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలను తెలుసుకుని దానికనుగుణంగా సేవలు అందించాలన్నారు. నూతన కార్యవర్గాన్ని సహచర సభ్యులు అభినందించారు. మండపేట మండల అధ్యక్షులు కోన సత్యనారాయణ, వాసంశెట్టి ఈశ్వరరావు, కె.వీరమల్లేశ్వరరావు, చెల్లబోయిన వెంకటరమణ, జి.శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



పీఎంపీ నూతన కమిటీకి అభినందనలు తెలుపుతున్న సహచరులు

మంచినీటి పథకం పనులు వారంలో పూర్తి చేయాలి



అంబాజీపేటలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

అంబాజీపేట: మాచవరం శివారు కామయ్యకోడులో ఉన్న రక్షిత మంచినీటి పథకానికి సంబంధించిన పనులు వారంలోగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ రక్షిత మంచినీటి పథకాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి మాచవరం గ్రామస్తులకు తాగునీరు అందించాలన్నారు. అందుకు అధికారులు చర్యలు తీసుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాలుగు మండలాల్లోను జల్‌జీవన్ మిషన్ పనులను, ఇంటింటికీ రక్షిత మంచినీరు అందించేందుకు ఏర్పాటు చేసిన కుళాయి పనులను నవంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. నగరం గ్రామంలో గెయిల్ ఆర్థికసాయంతో నిర్మిస్తున్న ఇంటింటికీ సురక్షిత మంచినీటి ప్రాజెక్టును త్వరితగతని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పద్మనాభం, ఏఈఈలు కళ్యాణ చక్రవర్తి, ఏఈఈ సుకీర్తి, చలమయ్య పాల్గొన్నారు.

విద్యారంగానికి ప్రభుత్వం ప్రాధాన్యం

సఖినేటిపల్లి: విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. సోమవారం మోరి జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద, వంట గిన్నెలు, సామగ్రి పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. నాడు-నేడు పథకంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం మరింత తీర్చిదిద్దిందన్నారు. జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, ఎంపీపీ వీరా మల్లిబాబు, సర్పంచ్ పి.లక్ష్మీ పద్మ మంగతాయారు, ఎంపీటీసీ జాన లక్ష్మీ దుర్గ సూర్యావతి, ఎంఈవో1, 2 డి.కిషోర్ కుమార్, ఎం.వెంకటేశ్వరరావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ జాన శంకరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముప్పర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మోరి ఉన్నత పాఠశాలలో వంట సామగ్రి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాపాక

అయ్యప్పస్వాముల మాలధారణ



మడికిలో అయ్యప్ప మాలధారణ చేపట్టిన భక్తులు

ఆలమూరు: మండలంలోని మడికిలో వేంచేసిన బాలాత్రిపుర సుందరీ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాముల మాలధారణ వైభవంగా జరిగింది. గురుస్వామి దొండపాటి సుబ్బరాజు ఆధ్వర్యంలో ఒకే పీఠంలో 76 మందికి ఏకకాలంలో ఈ అయ్యప్ప దీక్షను చేపట్టారు. కడియం మండలం బుర్రిలంకకు చెందిన తడాల వీర వెంకటరావు తొలి మండల దీక్ష మాలధారణ చేశారు. అయ్యప్ప స్వామి కఠోర దీక్ష నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామికి 41 రోజుల పాటు పూజలు నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణమంతా స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప దీక్షధారుల శరణు ఘోషతో మారుమ్రోగింది. అలాగే ఆలమూరు, సందిపూడి తదితర గ్రామాల్లో భక్తులు అయ్యప్ప మాలధారణను స్వీకరించి అనునిత్యం పూజలు నిర్వహిస్తూ భక్తి పారవశ్యం పొందుతున్నారు.

ఎస్‌ఈఏఎస్ సర్వేను విజయవంతం చేయాలి

రావులపాలెం: స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎస్‌ఈఏఎస్)ను విజయవంతం చేయాలని సమగ్ర శిక్ష అధికారులు, డీసీబీ సెక్రటరీ బి.హనుమంతరావు, సమగ్ర శిక్ష సీఎంఓ బీవీవీ సుబ్రహ్మణ్యం, ఆల్టర్నేటివ్ స్కూల్స్ కోఆర్డినేటర్ రమేష్ బాబు, ఏఎంఓ పి.రాంబాబు, డైట్ లెక్చరర్ బాలరాజు పిలుపునిచ్చారు. స్థానిక సెయింట్ ప్యాట్రిక్ పాఠశాలలో సోమవారం రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు, ఎంఈవోలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఎంఈఓలు క్రిస్టోఫర్, శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మదింపు చేసేందుకు రాష్ట్ర విద్యా పరిశోధన మండలి ఈ సర్వే నిర్వహిస్తుందన్నారు. ఈ సర్వేతో పాఠశాలల్లో 3, 6, 9 తరగతి చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు వీలవుతుందన్నారు. నవంబర్ మూడో తేదీన నిర్వహించే సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సమగ్ర శిక్ష అధికారి నాగేశ్వరరావు

క్లుప్తంగా

లక్ష్మీనృసింహుని సన్నిధిలో డీఎస్పీ వెంకటరమణ



డీఎస్పీ రమణకు స్వామి చిత్రపటం ఇస్తున్న ఏసీ

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో సోమవారం కొత్తపేట డీఎస్పీ కె.వెంకటరమణ కుటుంబ సమేతంగా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ప్రధాన అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు వారికి ఆశీర్వచనాలు పలికారు. స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాన్ని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ అందజేశారు.

ఓటు నమోదు చేయించుకోండి

అంబాజీపేట: అర్హులై ఉండి ఓటు లేని వారు ఆయా గ్రామాల్లో బీఎల్వోల వద్ద ఓటరుగా నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ టి.మంగతాయారు సోమవారం తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నెల రోజుల పాటు ఓటు నమోదుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. చేర్పులు, మార్పులు, తొలగింపులు చేసుకునే అవకాశం ఉందన్నారు.

భారీ అన్నసమారాధన

ఆలమూరు: శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల ముగింపును పురస్కరించుకుని మండలంలోని చెముడులంకలో సోమవారం భారీ అన్నసమారాధన జరిగింది. స్థానిక శ్రీకృష్ణదేవ రాయ కల్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన దేవి మండప ఆవరణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పిండివంటలతో ఈ అన్నసమారాధన ఏర్పాటు జరిగింది. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అన్నదానాన్ని స్వీకరించారు. మండపం వద్ద ఏర్పాటు చేసిన పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

బస్సు వేళలు మార్చాలని వినతి

రాజోలు: మలికిపురం కళాశాల పని వేళలకు వీలుగా ఆర్టీసీ బస్సుల సమయాల్లో మార్పులు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం రాజోలు ఆర్టీసీ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. మలికిపురం డిగ్రీ కళాశాల తరగతులు ఉదయం 7.30 గంటలకు ప్రారంభం అవుతున్నాయని ఆ సమయానికి అనుగుణంగా రాజోలు, కరవాక, సఖినేటిపల్లి, అంతర్వేది నుంచి వచ్చే బస్సుల సమయాల్లో మార్పులు చేయాలని కోరారు. అలాగే మధ్యాహ్నం 1.20 గంటలకు మలికిపురం నుంచి ఆయా ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘ నాయకులు దేవ రాజేంద్రప్రసాద్, రాపాక మహేష్, తాడి సహదేవ్, తాడి రవీంద్ర, ఐ.మణికంఠ, కె.రోహిత్, కె.సుమంత్, రషీద్, యశ్వంత్, ఎ.చందు, జి.శివ, కె.హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ పథకాలను పునరుద్ధరించాలి

మామిడికుదురు: గత నాలుగేళ్ల నుంచి నిర్వీర్యమైన ఎస్సీ, ఎస్టీ పథకాలను పునరుద్ధరించి దళితులను ఆదుకోవాలని కోరుతూ దళిత సంఘాల నేతలు సోమవారం తహసీల్దార్ రియాజ్ హుస్సేన్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు రావల్సిన సబ్ ప్లాన్ నిధులను, ఎస్సీ కార్పొరేషన్ నిధులను ప్రభుత్వం వేరే పథకాలకు మళ్లిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం నిర్వీర్యం చేయడం దారుణమన్నారు. వాటిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూపతి వెంకటపతి, నీతిపూడి చంద్రరావు, కలిగితి పళ్లంరాజు, బత్తుల జనార్దనరావు, బత్తుల మురళీకృష్ణ, దీపాటి శివప్రసాద్, నల్లి శ్రీనివాస్, బొంతు మణిరాజు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

మామిడికుదురు ఆల్‌క్యాస్ట్ కాలనీలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జనసేన నేతలు సోమవారం తహసీల్దార్ రియాజ్ హుస్సేన్‌కు వినతిపత్రం ఇచ్చారు. శ్మశానవాటికలోని డంపింగ్ యార్డ్‌ను తరలించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రుద్రా శ్రీనివాస్, యింటి ప్రసాద్, తుమ్మిడి సత్యనారాయణ పాల్గొన్నారు.

కళాకృతుల ఆవిష్కరణ

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో టేకు చెక్కపై చెక్కిన దశావతారాలు, శ్రీకృష్ణుని లీలలు, గంధర్వ కన్యలతో కూడిన శిల్ప కళాకృతులను ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు సోమవారం ఆవిష్కరించారు. హైదారాబాద్‌కు చెందిన దాత డాక్టర్ ఏకాంబరాచార్యులు, రుక్మిణి దంపతుల స్మారకార్థం వారి కుమారుడు రాపాక వెంకటరామ్‌గోపాల్, సత్యనారాయణమూర్తి కుటుంబ సభ్యులు రూ.8 లక్షలతో వీటిని తయారు చేయించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయన్నారు. ఆయన దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, మాజీ చైర్మన్ పిచ్చుక చిన్న, సర్పంచ్ గెద్దం మంగాలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ గెద్దం కృష్ణమూర్తి, ఆలయ ఈఓ జి.మాధవి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము, ట్రస్టు బోర్డు సభ్యులు చిట్టాల సత్తిబాబు, కొమ్ముల సూరిబాబు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పొదుపు దినోత్సవం

పి.గన్నవరం: నరేంద్రపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మమత స్వచ్ఛంద సేవాసమితి అధ్యక్షుడు కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ పొదుపు దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్ఆర్ఐ పెనుమాల జాన్‌బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పొదుపును అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. డబ్బును, ఇంధనాన్ని, నీటిని పొదుపుగా వినియోగించాలని అన్నారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యురాలు పెనుమాల దేవి, తిరుమనాథం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సహస్ర నామ పారాయణ



లలితా సహస్రనామ పారాయణలో పాల్గొన్న మహిళలు

మామిడికుదురు: మొగలికుదురులోని జగ్గన్నపేటలో చౌడేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం సామూహిక శ్రీలలితా సహస్రనామ పారాయణ మహాయజ్ఞం జరిగింది. భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ ప్రాగణంలో డాక్టర్ అనంతలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు లలితా సహస్రనామ పారాయణ చేశారు. అనంతరం ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. ఈ పారాయణలో పాల్గొనడం, వినడం, ద్వారా అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులవుతారని పేర్కొన్నారు. పలువురు స్థానికులు సహస్రనామ పారాయణలో పాల్గొన్నారు.

జల్‌జీవన్ మిషన్ పనులకు శ్రీకారం

ఆత్రేయపురం: మండలంలోని మెర్లపాలెంలో జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మెర్లపాలెంలో రూ.78 లక్షలు నిధులు మంజూరైనట్లు ఎంపీడీఓ నాతిబుజ్జి తెలిపారు. నిధులతో గ్రామంలో పైపులైన్, బోర్‌వెల్ తదితర పనులు చేపట్టేందుకు మంగళవారం శ్రీకారం చుట్టినట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

మలికిపురం: మండలంలోని గొల్లపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదని మండల విద్యుత్ శాఖ ఏఈ ఎం.సతీష్ సోమవారం తెలిపారు. విద్యుత్ లైన్లపై ట్రీ కటింగ్ కారణంగా ఈ అంతరాయం ఉంటుందన్నారు. అలాగే లక్కవరం, మలికిపురం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ అంతరాయం ఉంటుందన్నారు.

గుణాత్మక బోధన మెరుగునకు సీస్ ఎగ్జామ్

కొత్తపేట: విద్యా విధానంలో గుణాత్మక బోధనను మెరుగు పరుచేందుకు స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే (ఎస్ఈఏఎస్) పరీక్ష నిర్వహిస్తున్నట్టు డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డీసీఈబీ) సెక్రటరీ బి.హనుమంతరావు తెలిపారు. ఎస్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో వచ్చే నెల 3 న ఎస్ఈఏఎస్ పరీక్షకు కొత్తపేట, పి.గన్నవరం మండలాలల్లో ఎంపిక చేసిన పాఠశాలల్లో సీస్ ఎగ్జామ్ నిర్వహణకు స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఎంపిక కాబడిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్‌కు సోమవారం కళాశాలలో శిక్షణ నిర్వహించారు. ఎంఈఓ మట్టపర్తి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీసీఈబీ హనుమంతరావు, ఏపీఓలు ఆదినారాయణ, పి.రాంబాబు పాల్గొని పరీక్ష ఎలా నిర్వహించాలి వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెండు మండలాల ఎంఈఓలు లీలావతి, హెలీనా, సీహెచ్ వీరభద్రం, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాల్గొన్నారు.